aglasem.com

FOR KARNATAKA CLASS 10 PREPARATION

Karnataka SSLC Model Question Paper 2027 for Telugu First Language (Paper 3)

EXAM	YEAR	TYPE	SUBJECT
Karnataka Class 10	2027	Sample Paper	Telugu

KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD

Malleshwaram, Bengaluru-560003

2025-26 S.S.L.C MODEL QUESTION PAPER-III

Subject : First Language – TELUGU

Subject Code : 04-L

Maximum Marks : 100 **Time : 3 Hourse 15 Miniutes**

విద్యార్థులకు సాధారణ సూచనలు:

1. ఈ ప్రశ్న పత్రిక 45 ప్రశ్నలు కల్గియున్నది.
2. ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
3. కుడివైపు మార్జిన్లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిపు అంకములు / మార్కులను సూచించును.
4. ప్రశ్న పత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ట సమయాన్ని ప్రశ్నపత్రిక పై భాగంలో సూచించడమైనది అందులో ప్రశ్న పత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

I. కింది ప్రశ్నలకు దిగువ నాలుగు జవాబులు ఇవ్వబడిన వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి. **$6 \times 1 = 6$**

1. కవీంద్ర ఇది ఈ సంధి యగును.

(ఎ) సవర్ణదీర్ఘ సంధి (బి) గుణసంధి

(సి) వృద్ధి సంధి (డి) యణా దేశ సంధి

2. చదువు సంధ్యలు – ఇది ఈ సమాసమగును.

(ఎ) ద్విగు సమాసం త (బి) తత్పురుష సమాసం

(సి) ద్వంద్వ సమాసం (డి) కర్మధారయ సమాసం

3. జాబు, జవాబు– వానికి నానార్థములిచ్చు పదం.

(ఎ) తూర్పు (బి) ఉత్తరం

(సి) పడమర (డి) దక్షిణం

4. కొరకున్, కై – ఇవి ఈ విభక్తి చెందిని ప్రత్యయాలు.

(ఎ) చతుర్థీ (బి) పంచమి

(సి) షష్టి (డి) సప్తమి

5. య, వ, ర, ల ను ఇలా పిలుస్తారు.

(ఎ) వృద్ధులు (బి) అనునాసికములు

(సి) ఉష్మములు (డి) యణ్ణులు

6. పురము, విమానము, పట్టణము, నగరము – ఇందులో గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి.

(ఎ) పురము (బి) విమానము

(సి) పట్టణము (డి) నగరము

II. కింది వాటికి పద సంబంధాలను రాయండి. **4 × 1 = 4**

7. నామవాచకం : పేర్లను తెలుపును : : క్రియ : _____

8. మునిగి – మున్గి : : నీరము – _____

9. వివేకం × అవివేకం : : సాధ్యం × _____

10. దీపం – దివ్వె : : విద్య – _____

III. కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి. **7 × 1 = 7**

11. రామాయణంలో ఆనెగొందిని ఏమని పిల్చేవారు?

12. మధుమాసం ఎక్కడ అవతరిస్తుంది.

13. సర్వ సద్గుణములలో శ్రేష్ఠమైనది ఏది?

14. మొట్టమొదటి భారతీయ విమాన చోదకుడెవరు?

15. లక్ష్మీమిత్తల్ ఏ కర్మాగారాధినేత?

16. ఎవరి మీద సమాజం ఆశలు నిలుపుకొన్నది?

17. ఈ ప్రపంచంలో నిస్స్వార్థ జీవులేవరు?

IV. కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి. **10 × 2 = 20**

18. మితాహారం వలన కలిగే లాభాలేమిటి?

19. ఉద్యోగి జీవితం ఎలా సాగిపోతుంది?

20. దేవి వలన కళాధర్మం నశిస్తుంది?

21. సామెతలు ఎన్నిరకాలు? అవి ఏవి?

22. వృద్ధ మాతాపితలు ఉన్న ఇల్లు ఎలా వర్ధిల్లుతుంది?

23. తెనాలి రామలింగనికి గల కవితా లక్షణాలేమిటి?

24. పంపా సరోవరమనే పేరు ఎలా వచ్చింది?

25. ఇరులు నరులకు ఏ విధంగామరులు కల్పిస్తాయి?

26. కర్ణునికి ఏది ఇంద్రజాలమనిపించింది?

27. 'మమకారం' పాఠ్యభాగ రచయిత ఎవరు? ఆయన రచనలేవి?

V. కింది కవుల కాలము, బిరుదము మరియు చరనాదులను తెల్పండి. **2 × 3 = 6**

28. శ్రీదేవుల పల్లి రామానుజరావు

29. ఎఱ్ఱా ప్రెగ్గడ

VI. కింది పద్యపాదమునకు గణవిభజన చేసియతిని గుర్తించి, ఏ పద్యపాదమో తెలుపుము **1 × 3 = 3**

30. కమ్మని స్వప్నమంద వలె కాంచితి నిన్ మలిప్రొద్దు చీకటుల్

VII. కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి. **1 × 3 = 3**

31. జానకి కోకిలలా అందంగా పాడింది.

VII. కింది సామెతలలో ఒక దానిని వివరించండి **1 × 3 = 3**

32. అనువుగానిచోట అధికులమనరాదు

(లేదా)

దాసుని తప్పు దండములో సరి

VIII. కింది సందర్భములను వివరించండి. **6 × 3 = 18**

33. గట్టిగా గొల్వ రాఘవుడుండగంటి.

34. మాటలాడ పని కలిగి వచ్చితిని

35. 'మాయయ్య సుడీ' యని యప్పగించు.

36. ఆమె భావోద్వేగం వర్ణణాతీతం.

37. ఈ సందర్భంలో వారి సాహితీ జీవన స్రవంతి విస్తృతమైంది.

38. ప్రభువులు గోరంతలు కొండంతలు చేయుచున్నారు.

X. కింది పద్యానికి సారాంశాన్ని రాయండి. **1 × 4 = 4**

39. ప్రొద్దుకంటెను ముందె నిద్దురలేచి
క్షేత్ర లక్షిని భక్తి సేవించు వేళ
పొంగారు నీరక్తి పువ్వు పువ్వునను
నిండారు నీశక్తి పండు పండునను!

XI. కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి. **1 × 4 = 4**

40. ఆపదలందు ధైర్యగుం ----------

---------- సజ్జ నాళికిన్

(లేదా)

ఆకాశంబును ----------

---------- భక్తచింతామణీ!

XII. కింది వానిల్య ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి. **2 × 4 = 8**

41. ఆవు తన దూడకు చెప్పిన హితవచనాలను తెల్పండి.

(లేదా)

'వాత్సల్యం' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

42. అదృష్టవంతులకు ఆపదలు సంపదలుగనే పరిణమించును గదా! దీనిని వివరించండి.

(లేదా)

కౌరవ పాండవుల నడుమ కలహానికి దారి తీసిన పరిస్థితులను వివరించండి.

XIII. కింది గద్యాన్ని చదివి దిగువ యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి.

$1 \times = 4\,(2+2)$

43. వాతావరణ కాలుష్యము అన్న సమస్య అనాది నుంచి అంతో ఇంతోవుంది. ఇసుక తుఫానులు, అగ్ని పర్వాతాలు ప్రేలడం, కార్చిచ్చు వల్ల వాతావరణం కలుషితమవుతుంది. జంతు మృత కలేబరాలు కుళ్ళినప్పుడు అనేక రకాలైన వాయువులు ఈ విధంగా అనుక్షణం పెరుగుచున్న ఈ వాతావరణ కాలుష్యము పెద్ద సమస్యగా తయారైనది. అంతులేని పారిశ్రామికీకరణ, ఎడతెగని జనాభా పెరుగుదల, నిరక్షరాస్యత, వాతావరణ పరిశుభ్రతకు సంబంధించిన కనీస పరిజ్ఞానము లేక పోవడం మొదలగునవి వాతావరణ కాలుష్యానికి కారణాలుగా చెప్పవచ్చు. ఈ వాతావరణ శుద్ధి చేయడానికి వృక్షాల పెంపకమే తిరుగులేని పద్ధతి. క్షీణించి పోతున్న అటవీ సంపదను కాపాడడం ఎంతైనా అవసరం ఉన్నది. ఈ అటవీ సంపద అభివృద్ధి యగుటకు వన్యమృగ సంరక్షణ కూడా ఎంతో అవసరము. ఉద్యాన వనములు, పచ్చిక మైదానముల సంఖ్య పెరగాలి. పట్టణాల పెరుగుదలను అరికట్టాలి.

ప్రశ్నలు

అ) వాతావరణం ఏవిధంగా కలుషితం అవుతుంది?

ఆ) వాతావరణ కాలుష్యమును అరికట్టుటకు తీసుకోవాల్సిన చర్యలేవి?

XIV. కింది వానిలో ఒకదానికి లేఖ రాయండి. **$1 \times 5 = 5$**

44. మీ వీధిలో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించమని కోరుతూ మున్సిపల్ శాఖాధికారిగారికి లేఖ వ్రాయుము.

(లేదా)

ఇటీవల మీ పాఠశాలలో జరుపుకున్న బాలల దినోత్సవాన్ని వివరిస్తూ నీ మిత్రునికి లేఖ వ్రాయుము.

XV. కింది వానిలో ఒక దానికి 15 వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి. $1 \times 5 = 5$

45. వాతావరణ కాలుష్యం

(లేదా)

వార్తా పత్రికలు

■■■■■■